మహాశివరాత్రి వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాలయాల్లో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. పలు చోట్ల అన్నదానం ఏర్పాటు చేశారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేట టౌన్ : పిల్లలమర్రి దేవాలయంలో ఎస్పీకి జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


సూర్యాపేటలోని పాత శివాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు


పిల్లలమర్రి ఎరకేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, కుటుంబ సభ్యులు


నాగారంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తదితరులు


సూర్యాపేట : పిల్లలమర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి దంపతులు


తిరుమలగిరి : గుండెపురిలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


సూర్యాపేటలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో..


పిల్లలమర్రి ఎరకేశ్వర ఆలయంలో క్యూలో వెళ్తున్న భక్తులు..


తుంగతుర్తిలో శివపార్వతుల కల్యాణం..


తిరుమలగిరి : జలాల్‌పురంలోని అష్ట లింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఆత్మకూర్ (ఎస్) : కందగట్ల శివాలయంలో..


చివ్వెంలలోని శివాలయంలో బారులుదీరిన భక్తులు


సూర్యాపేటలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో..


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని పార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో..


తిరుమలగిరిలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం..


పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లోని శ్రీత్రికుటేశ్వర ఆలయంలో..


అర్వపల్లి : పర్సాయపల్లిలోని భవాని సమేత జంగమేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్లు శివాలయంలో..


ఆత్మకూరులోని శివాలయంలో..


నూతనకల్ : శంభులింగేశ్వర ఆలయంలో..


సూర్యాపేటలోని రామలింగేశ్వర ఆలయంలో..


మద్దిరాల : రామలింగేశ్వరస్వామి ఆలయంలో..


తుంగతుర్తి : కొత్తగూడెంలోని శివాలయంలో..


నాగారం : వర్ధమానుకోట శివాలయంలో..


నాగారంలోని శివాలయంలో..


సూర్యాపేట : కేసారంలో అన్నదానం..


అర్వపల్లి : కొమ్మాలలోని పార్వతీ సోమలింగేశ్వరస్వామి ఆలయానికి జలబిందెలతో వస్తున్న భక్తులు

క్లుప్తంగా

ఆలయానికి ఊరేగింపుగా ఉత్సవమూర్తులు


ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న పాలకవర్గ సభ్యులు, అర్చకులు

అర్వపల్లి : ధనుర్మాస ఉత్సవాలు పూర్తయినందున అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం నుంచి ఉత్సవమూర్తులను, సేవలకు ఉపయోగించే వాహనాలను మంగళవారం రాత్రి జాజిరెడ్డిగూడెంలోని ఆలయానికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, బైరబోయిన రామలింగయ్య, ధర్మకర్తలు రాగి అనిల్, దల్వాయి రేఖశ్రీధర్, నిమ్మల కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు, పెద్ది శ్రీనివాస్, మాదగాని విక్రం, శిగ రవి, శిగ శ్రీను, నర్సింగ సమ్మయ్య, నిమ్మల నిరంజన్, సైదుల కిరణ్, రవీందర్, యాదగిరి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, చక్రవర్తి, స్వామి సేవకులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో జీవాలు, కోళ్లు మృతి

అర్వపల్లి : జీవాలు, కోళ్లపై కుక్కల దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మండల పరిధిలోని తిమ్మాపురంలో తాజాగా రెండోసారి మరో కాపరి జీవాల మందపై వీధి కుక్కలు దాడిచేసి గొర్రెలు, మేకలు, కోళ్లను చంపివేశాయి. గ్రామానికి చెందిన మద్ది లింగయ్య అనే కాపరి మందపై మంగళవారం అర్ధరాత్రి దాటాక వీధికుక్కలు గుంపుగా వచ్చి అందులోని గొర్రెలు, మేకలపై దాడి చేయగా మూడు గొర్రెలు, 2 మేకలు చనిపోయాయి. ఇంకా పదుల సంఖ్యలో గొర్రెలు, మేకలు గాయపడ్డాయి. కాగా అక్కడే ఉన్న కొన్ని కోళ్లను కూడా దాడి చేసి చంపివేశాయి. ఈ కుక్కల దాడిలో సుమారు రూ.70వేల వరకు నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన పలువురు పెంపకందారుల జీవాలపై వీధి కుక్కలు దాడిచేసి చంపివేశాయి. కుక్కల భయంతో జీవాల పెంపకందారులు ఆందోళన చెందుతున్నారు. వీధి కుక్కలను నివారించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పటేల్ రమేష్ రెడ్డి, తదితరులు


చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, మాజీ సర్పంచ్ జటంగి వెంకటేశ్వర్లు యాదవ్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర టూరిజం అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్ షఫిఉల్లా, గోగుల ఈదయ్య, మట్టపల్లి అభినయ్, జంపాల మహేష్, బయ్య అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరిక

నాగారం : డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు మామిడాల సత్యనారాయణ, లింగాల సైదులుతో పాటు మరికొంతమంది నాయకులు బుధవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్‌రెడ్డిలు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు దందోలు ధనుంజయ్, బయ్యం లింగయ్య, ఎస్‌డీ.బడేమి యా, సంపెట కృష్ణమూర్తి, గాడుదల శ్రీను, పెరుమాళ్ల జానీ, నాతి బాలరాజు, కళింగారెడ్డి, కడారి సైదులు, నాగరాజు, కూతాలి లింగయ్య, లింగాల లక్ష్మయ్య, పరశురాములు, నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాతి రమేష్ భార్య నాతి రాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 50కేజీల బియ్యం, రూ.30,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్ రెడ్డి, శీల కృష్ణమూర్తి, నాతి మహేష్, నాతి శ్రీనివాస్, శీల రవీందర్, వెంకట్‌రెడ్డి, మున్నా, మహేష్, ఉప్పలయ్య, అజయ్ పాల్గొన్నారు.


ఆర్థికసాయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

• అదనపు కలెక్టర్ రాంబాబు

చివ్వెంల : ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరుగనున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న అన్ని ఓట్లు పోలైనప్పటికీ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ముగించకూడదని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మైనింగ్ పర్మిషన్ రద్దు చేయాలని ధర్నా


ధర్నా చేస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి : తొండ గ్రామంలోని సర్వే నంబర్ 98లో మైనింగ్ పనులు ఆపాలని బుధవారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తొండ గ్రామంలో ఎలాంటి గ్రామ సభ ఆమోదం లేకుండా సర్వే నంబర్ 98లోని గుట్ట ప్రాంతాన్ని పటేల్ అండ్ కంపెనీకి లీజుకు ఇచ్చారని ఆరోపించారు. ఈ మైనింగ్ వల్ల చుట్టు పక్కల ప్రాంతాల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతారని, బోరు, బావులు పూర్తిగా ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ పక్కనే ఉన్న రైతు వేదిక, ఇమ్మిగ్రేషన్ షెడ్లు, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డులు పూర్తిగా దెబ్బతింటాయని అన్నారు. చుట్టు పక్కల ఉన్న పేద రైతులు ఈ గుట్టపైనే పశువులను, జీవాలను మేపుకుంటారని తెలిపారు. ఇదే సర్వే నంబర్‌లో రూ.300 కోట్లతో ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం శంకుస్థాపన కూడా చేశారని అన్నారు. మైనింగ్ పనులు చేపడితే పాఠశాల భవనాలు, పిల్లలు ఇబ్బందులు పడతారని అన్నారు. ప్రభుత్వం వెంటనే మైనింగ్ పర్మిషన్ రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నీరటి ప్రవీణ్, ముత్యాల సోమయ్య, గొడుగు సోమనర్సయ్య, అంజయ్య, రమేష్, యాదగిరి, వెంకన్న, చంద్రయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలి

పెన్‌పహాడ్ : ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం చినగారకుంట తండాలో ఎండిపోయిన వరి పొలాలను సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

తిరుమలగిరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ హరిప్రసాద్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలోని పోలింగ్ బూత్‌కు ఎన్నికల సిబ్బంది సామగ్రితో చేరుకున్నారు. మొత్తం 59 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మమ్మద్ పాల్గొనారు.

పోలింగ్ కేంద్రానికి చేరిన సామగ్రి

అర్వపల్లి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి అర్వపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రానికి బుధవారం పోలింగ్ సామగ్రి చేరింది. మండలంలో 23మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని సహాయ ఓటర్ల నమోదు అధికారి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాలకృష్ణ, ఏఎస్ఐ రామకోటి, సీనియర్ అసిస్టెంట్ జలేందర్ రావు, గిర్దావర్‌లు వెంకట్‌రెడ్డి, ప్రసన్న, సిబ్బంది సువర్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ దయానంద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో మొత్తం 54 మంది ఉపాధ్యాయులు ఓటర్లు ఉన్నారని, వీరిలో 45 మంది పురుష ఓటర్లు, 9మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.


అర్వపల్లిలోని పోలింగ్ కేంద్రానికి చేరిన సామగ్రితో అధికారులు, పోలీసులు


పెన్‌పహాడ్ : పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సామగ్రితో తరలివస్తున్న సిబ్బంది

పెన్‌పహాడ్ : ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి బుధవారం ఎన్నికల సామగ్రిని పోలీసు బందోబస్తుతో తీసుకువచ్చారు. మండలంలో మొత్తం 52మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

నూతనకల్ : ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి సిబ్బంది ఎన్నికల సామగ్రి తరలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 41మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో పోలింగ్ కేంద్రానికి సామగ్రితో తరలివస్తున్న ఎన్నికల సిబ్బంది


మద్దిరాల : పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్


నూతనకల్ : పోలింగ్ కేంద్రానికి సామగ్రిని తరలిస్తున్న సిబ్బంది